# 2. గణిత శాస్త్ర ఉద్దేశాలు, విలువలు, బోధనా లక్ష్యాలు

1. అనుభవ, అభ్యసన, శిక్షణల ద్వారా జరిగే ఆశించిన ప్రవర్తనా మార్పులను ............ అంటారు.

ఎ) లక్ష్యాలు  బి) బోధన  సి) అభ్యసనం  డి) స్పష్టీకరణ

2. బోధన పూర్తైన తర్వాత విద్యార్థుల్లో చూడగలిగిన మార్పులు?

ఎ) వైఖరులు  బి) అభిరుచులు  సి) బోధనోద్దేశాలు  డి) బోధనా లక్ష్యాలు

3. జ్ఞానాత్మక రంగంలోని లక్ష్యాలను బ్లూమ్స్ ఎన్ని విధాలుగా విభజించారు?

ఎ) 4  బి) 7  సి) 6  డి) 8

4. సంజ్ఞానాత్మక వికాసాన్ని గురించి అపూర్వ కృషి చేసినవారు?

ఎ) బ్లూమ్స్  బి) పియాజే  సి) స్కిన్నర్  డి) యూక్లిడ్

5. వ్యక్తి జీవితంలో వ్యక్తీకరించే విషయాన్ని ........... అంటారు.

ఎ) ప్రవర్తన  బి) అభిరుచులు  సి) వైఖరులు  డి) లక్ష్యాలు

6. భిన్నాలను కూడి సమస్యను సాధిస్తాడు ఇది ఏ లక్ష్యాన్ని తెలియజేస్తుంది?

ఎ) జ్ఞానం  బి) అవగాహన  సి) కౌశలాలు  డి) వినియోగం

7. భావన అర్థం, నిర్వచనం, ఉదాహరణ, పోలిక, భేదాలు చెప్పటం, వర్గీకరించడం మొదలైన అంశాలు తెలియచేసేది?

ఎ) అవగాహన  బి) జ్ఞానం  సి) నైపుణ్యం  డి) కౌశలాలు

8. భావావేశ రంగంలో అత్యున్నత స్థాయి లక్ష్యం?

ఎ) మూల్యాంకనం  బి) అనుకరణం  సి) లాక్షణీకరణం  డి) సహజీకరణం

9. ఇచ్చిన భిన్నానికి సమాన భిన్నాన్ని పోల్చడం ఏ లక్ష్యానికి సంబంధించింది?

ఎ) జ్ఞానం  బి) నైపుణ్యం  సి) అవగాహన  డి) పైవన్నీ

10. నాణేనికి ఉన్న బొమ్మ, బొరుసు లాంటి ఉద్దేశాలు?

ఎ) ప్రయోజనోద్దేశం, ఉదర పోషనోద్దేశం  బి) క్రమశిక్షణోద్దేశం, శీలోద్దేం

సి) క్రమశిక్షణోద్దేశం, ఉదరపోషనోద్దేశం  డి) సాంస్కృతికోద్దేశం, శీలోద్దేశం

11. 'ఎందుకు బోధించాలి' అనేదానికి సమాధానమిచ్చేది?

ఎ) విద్యావిలువలు  బి) పాఠ్యప్రణాళిక  సి) బోధనోపకరణలు  డి) బోధనా పద్ధతులు

12. 'సమాజంలో జీవించే ప్రతి వ్యక్తికి గణితం ఎంతో అవసరం' అని తెలియజేసే విలువ?

ఎ) క్రమశిక్షణ విలువ  బి) సాంస్కృతిక విలువ

సి) సామాజిక విలువ  డి) సౌందర్యాత్మక విలువ

13. కిందివాటిలో ఉన్నత పాఠశాల స్థాయి గణిత బోధన ఉద్దేశాలు?

ఎ) విద్యార్థుల్లో తర్క వివేచనా శక్తిని, విశ్లేషణా శక్తిని పెంపొందించడం

బి) గణిత శాస్త్ర నైపుణ్యాలను, దృక్పథాలను విద్యార్థి నిత్యజీవితంలో వినియోగించే విధంగా చూడటం

సి) విద్యార్థులు మేధస్సుకు తగిన శిక్షణ ఇవ్వడం

డి) పైవన్నీ

**14. బేకన్ అభిప్రాయం ప్రకారం గణిత సంస్కృతి?**

ఎ) అద్దం వంటిది బి) పునాది వంటిది సి) అవరోధం వంటిది డి) శక్తి వంటిది

**15. ''మానవుడు గణిత జ్ఞాన సముపార్జన వల్ల తాను సుఖపడుతూ ఇతరులకు సహాయం చేయగలుగుతాడు'' అని తెలియజేసే ఉద్దేశం?**

ఎ) సాంస్కృతికోద్దేశం బి) జ్ఞానోద్దేశం సి) సన్నాహోద్దేశం డి) క్రమశిక్షణోద్దేశం

**16. ఏ రంగంలోని లక్ష్యాలను మూల్యాంకనం చేయడం కష్టం?**

ఎ) జ్ఞానాత్మక రంగం బి) భావావేశ రంగం

సి) మనోవికాస రంగం డి) మానసిక చలనాత్మక రంగం

**17. 'విద్యార్థి సంవర్గమాన పట్టికలను వ్యాఖ్యానిస్తాడు' ఇది ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?**

ఎ) జ్ఞానం బి) అవగాహన సి) వినియోగం డి) నైపుణ్యం

**18. 'విద్యార్థి తాను చేసిన తప్పులను నిస్సంకోచంగా అంగీకరిస్తాడు' ఇది ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?**

ఎ) అభిరుచి బి) శాస్త్రీయ వైఖరి సి) అనుకూల వైఖరి డి) అభినందన

**19. 'బ్లూమ్స్ వర్గీకరణలో విలువల గురించి ఎక్కడా స్పష్టత లేదు' అని అభిప్రాయపడినవారు?**

ఎ) సాకెట్ బి) ఆర్న్‌వెల్ సి) కెల్లీ, ల్యూటోమ్ డి) మాక్స్‌వింగో

**20. కిందివాటిలో 'ఆత్మవిశ్వాసం' అనే లక్ష్యానికి చెందిన ఓ స్పష్టీకరణ?**

ఎ) విద్యార్థి పటాలలోని దోషాలను సరిచేస్తాడు బి) విద్యార్థి ఖచ్చితత్వానికై కృషి చేస్తాడు

సి) విద్యార్థి తన సాధనలను ప్రశ్నించుకుంటాడు డి) విద్యార్థి సమస్యను విశ్లేషణ చేస్తాడు

**జవాబులు**

1) సి 2) డి 3) సి 4) బి 5) ఎ 6) ఎ 7) ఎ 8) సి 9) సి 10) ఎ 11) ఎ 12) సి 13) డి 14) ఎ

15) బి 16) బి 17) బి 18) బి 19) బి 20) బి